# శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, ఆగస్టు10, ప్రభాతవార్త:** బేతంచెర్ల మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని శనివారం బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి దర్శించుకున్నారు. అలాగే శ్రీస్వామి అమ్మవార్లకు బీసీ రాజారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా బీసీ రాజారెడ్డి ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ అర్చకులు ఆయనకు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బీసీ రాజారెడ్డి చేత శ్రీ స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. తదనంతరం ఆయనకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఇటీవలే అధికారం చేపట్టిన తెలుగుదేశం ప్రభుత్వంలో వర్షాలు సకాలంలో కురవడంతో రాష్ట్రంలోని చెరువులు, బావులు, ప్రాజెక్టులు జలకళను సంతరించుకోవడం జరిగిందన్నారు. దీంతో రైతన్నలకు చాలా వరకు ఊరట లభించిందని అలాగే వారు పండించే పంటల్లో దిగుబడి అధికంగా రావాలని రాష్ట్రంలోని రైతన్నలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. బీసీ రాజారెడ్డి వెంట నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, యాగంటిపల్లె టీడీపీ నాయకులు బండి మౌలీశ్వరరెడ్డి, గోకులదిన్నె మధుసూదన్‌రెడ్డి, గోపాల్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

**కేశఖండన వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి :** బనగానపల్లె మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన అమడాల మధుశేఖర్(బీసీ రాజారెడ్డి డ్రైవర్) కుమారుడు, కుమార్తెల కేశఖండన శుభకార్యం శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయం నందు నిర్వహించారు. ఈ మేరకు మధుశేఖర్ ఆహ్వానం మేరకు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి కేశఖండన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అలాగే అవుకు మండలంలోని గోకులదిన్నె గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ద్వారం కృష్ణారెడ్డి మనువరాలు కేశఖండన కార్యక్రమానికి బీసీ రాజారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. బీసీ రాజారెడ్డి వెంట నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, యాగంటిపల్లె బండి మౌలీశ్వరరెడ్డి, గోకులదిన్నె మధుసూదన్‌రెడ్డి, గోపాల్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# రెండవ శనివారం వస్తే అంగన్‌వాడి సెంటర్లు బంద్..

### – రెండో శనివారం పిల్లలకు అందని పౌష్టికాహారం




**పత్తికొండ, ఆగస్టు 10, ప్రభాతవార్త**

ప్రతి నెల రెండవ శనివారం వస్తే మండలంలో అంగన్‌వాడి సెంటర్లు మూతబడుతున్నాయని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రతి నెల రెండవ శనివారం అంగన్‌వాడి పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహాం అందడం లేదని పిల్లల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలు ఉల్లంఘించి పనిదినాలను నిర్వహించడం లేదని ప్రతి నెల రెండో శనివారం అందించే పౌష్టికాహారం ఎక్కడికి వెళుతుందో అర్థం కావడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో ఘోరంగా విఫలమవుతున్నారన్నారు. అంగన్‌వాడి సూపర్‌వైజర్లు అంగన్‌వాడి సెంటర్లను కన్నెతి చూడడం లేదని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు గుసగుసలాడుతున్నారు. తూతూ మంత్రంగా అంగన్‌వాడి సెంటర్లు తెరుస్తున్నారని విధులకు హాజరైనట్లు పాత ఫోటోలను అప్‌లోడ్ చేస్తున్నట్లు సమాచారం. ఈ నెలలో 187సెంటర్లకు గుడ్లు కూడా సరిగా పంపిణీ జరగలేదని తెలుస్తోంది. ప్రీ స్కూల్ పిల్లలకు పునాది లాంటిదని ప్రీస్కూళ్లు ఇలా బంద్ చేస్తే విద్యను ఎలా నేర్చుకుంటారని పలువురు మండిపడుతున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు దృష్టి సారించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై సిడిపిఓ నరసమ్మను ప్రభాతవార్త వివరణ కోరగా రెండో శనివారం ప్రీస్కూల్, అంగన్‌వాడీ సెంటర్లు తెరుచుకోబడునని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి బంద్ చేస్తే అట్టివారిపై చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

# 26నుండి 31 వరకు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**కోవెలకుంట్ల, అగస్టు 10, ప్రభాతవార్త**

ఈనెల 26నుండి 31వరకు కోవెలకుంట్ల పట్టణంలోని జిసిఆర్ సూర్యమనారాయణరెడ్డి ఇంటి వద్ద శ్రీకృష్ణాష్టి వేడుకల నిర్వహిస్తున్నట్లు త్రైతా సిద్ధాంత ప్రభోదా సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కోవెలకుంట్ల అధ్యక్షులు డాక్టరు యు.జనార్ధన్ చెప్పారు. ఇందు కోసం స్థానిక పోలీసు స్టేషన్‌లో యస్ఐ అనుమతి కోరుతూ వినతి పత్రము ఇవ్వడము జరిగిందని అయన అనుమతిని మంజూరు చేశారని చెప్పారు. 26నుండి 5 రోజుల పాటు జరిగే కృష్ణాష్టికి వేడుకల్లో భక్తులు పాల్గొని కృష్ణుడి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏ.రామసుబ్బారెడ్డి మధుసాదన, వెంకటరమణ, సుబ్బారావు, సుదాకరు, చౌడయ్య, సూర్యుడు, యం.సి.సుబ్బరాయుడు వెంకటసుబ్బయ్య తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా యూటీఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు

### – హక్కుల సాధనకై అలుపెరగని పోరాటాలు చేసిన యూటీఎఫ్

**ఆదోనిలీగల్, ఆగస్టు10, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో శనివారం యూటీఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలను యూటీఎఫ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ సీనియర్ నాయకురాలు వాణి కుమారి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సహాయ అధ్యక్షులు జీవిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా యూటీఎఫ్ సీనియర్ నాయకులు విరూపాక్షి, పాపయ్య, కృష్ణమూర్తి, కుమిదినిదేవి, వాణి కుమారి, ఫయాజ్, సునీల్, రాజ్‌కుమార్ మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం ప్రాంతీయవాదం, క్యాడర్ల వారీగా, మేనేజ్‌మెంట్‌లవారీగా విడిపోయిన ఉపాధ్యాయులను ఏకతాటిపైకి తీసుకురావడం రాష్ట్రవ్యాప్తంగా యూటీఎఫ్ ఏర్పాటు ఆవశ్యమయ్యిందన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు ఉపాధ్యా సమస్యలపైన విద్యారంగ సమస్యలపైన అలుపెరుగని పోరాటాలు చేస్తూ ఎన్నో విజయాలు యూటీఎఫ్ సాధించిందన్నారు. ముఖ్యంగా అప్రెంటీస్ వ్యవస్థ రద్దు, బదిలీలో కౌన్సెలింగ్ విధానం, ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం, నోషనల్ ఇంక్రిమెంట్లు సాధనలో యూటీఎఫ్ కృషి అమోఘమన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, జీఓనం.117 రద్దు, సీపీఎస్, జీపీఎస్ రద్దుకై పోరాటాలు నిర్వహించి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాదిలింగప్ప, శ్రీనివాసులు, మల్లికార్జున, వివిధ మండలాల నాయకులు భోజరాజ్, రుద్రముని, పెద్దయ్య, హుసేని, నారాయణ, రమణ, నగేష , రుషికేష , కళావతి, రేణుకభాయి, కళ్యాణి, నాగలక్ష్మి, తేజ, లింగన్న, నరసయ్యగౌడ్, అమరేష్, రంగన్న, సుధాకర్, ఓంకార్, జహంగీర్, ఆవుల బసప్ప, భాస్కర్, జాబుద్దీన్, శివకుమార్‌గౌడ్, సిద్ధప్ప, గిరిబాబు, రెహమాన్, నజీర్‌అహ్మద్, జియావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




# సిఎం చంద్రబాబు రైతుల పక్షపాతి

### –ప్రజల వద్దకే పరిపాలన ఎన్డియే కూటమి లక్ష్యం

### –జలహారతి కార్యక్రమంలో మంత్రి బీసీ



**అవుకు, ఆగస్టు 10, ప్రభాతవార్తః**

అవుకు రిజర్వాయర్‌కు భారీ ఎత్తున నీరు రావడంతో శనివారం జలహారతి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్ల, మరియు భవన నిరా ్మణశాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి పాల్గొన్నారు. మొదటగా అవుకు శివారులోని పెద్ద చెరువు నందు మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి జలహారతి చేశారు. అనంతరం చెర్లోపల్లె వద్ద ఉన్న గేట్లన ఎత్తి కడప జిల్లాకు నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి అని తెలిపారు. ఎన్డియే కూటమి ప్రధాన లక్ష్యం ప్రజల వద్దకే పరిపాలన అందించడమని ఆయన తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో నీరు చెట్టు కార్యక్రమం ద్వారా రైతులకు, ప్రజలకు అనేక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి చెరువును నింపి రైతులకు సాగునీరు. ప్రజలకు తాగునీరు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో జమ్ములమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఐవి పక్కీరెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి చల్లా విజయభాస్కర్‌రెడ్డి, కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి, అవుకు మండల టిడిపి అధ్యక్షులు ఉగ్ర సేనారెడ్డి, వెంకటరమణ నాయక్, దంతెల రమణ, దూదేకుల తిక్కన్న, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాల తో కదిలిన విద్యుత్ శాఖ సిబ్బంది

### – ప్రత్యేకంగా రెండు ట్రాన్స్‌ఫార్మర్‌లు, విద్యుత్ స్థంభాలు ఏర్పాటు

**గోనెగండ్ల ఆగస్టు 10 ప్రభాతతార్త**

మండల కేంద్రమైన గోనెగండ్లలో లోవోల్టేజీ సమస్య తీరిందని విద్యుత్ ఏఈ సుధాకర్ అన్నారు. గ్రామంలో లోవోల్టేజి సమస్య ఉందని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ నాయకులు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో శనివారం విద్యుత్ సిబ్బంది గోనెగండ్లలో రెండు చోట్ల 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌లకు బదులు 160కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. అలాగే గ్రామంలో పలు చోట్లు ఎతైన విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ వైర్‌లను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో విద్యుత్ సమస్య తీరిందని విద్యుత్ అధికారులు తెలిపారు. టీడీపీ నాయకులు విద్యుత్ సిబ్బంది వెంట ఉండి పనులు చేయించారు. ఈకార్యక్రమంలో గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, మదీనా, బాబునాయుడు, శ్రీధర్‌నాయుడు, రామాంజినేయులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

### – ఎస్ఐ నరసింహులు

**ఆలూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త :**

ప్రశాంతమైన గ్రామాల్లో ఎవరైన శాంతి భద్రలకు విఘాతం కలిగిస్తే అట్టి వారిపై చర్యలు తప్పవని ఆలూరు ఎస్ఐ నరసింహులు అన్నారు. శుక్రవారం ఆలూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంంలో ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాల న్నారు. గ్రామాల్లో ఎవ్వరు కూడా గొడవలకు వెళ్లకుండ ప్రశాంత జీవనం గడపాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.



# రిటైర్డ్ హైస్కూల్ హెచ్ఎం విజయలక్ష్మి మృతి.

**కోసిగి, ఆగస్టు 10, ప్రభాతవార్త**



కోసిగి మండల పరిధిలోని జంపాపురం గ్రామ జెడ్పి హైస్కూల్ రిటైర్డ్ హెచ్ఎం విజయలక్ష్మి(72) శనివారం రాత్రి మృతిచెందారు.. కోసిగి గ్రామానికి చెందిన విజయలక్ష్మి విద్యాశాఖలోనే సుమారు 30 సంవత్సరాలుగా సేవలు అందించారు..నిరక్షరాస్యతలో ఎంతో వెనకబడిన కోసిగి మండలంలో విజయలక్ష్మి పలు గ్రామాలకు కాలు నడకన వెళ్తుతూ విద్యార్థులకుపాఠాలు చెప్పేవారు..గతంలో కోసిగి మండలంలోని ఐరన్‌గల్ గ్రామానికి బస్ సౌకర్యం లేకపోయినప్పటికి కోసిగి నుండి10 కిలోమీటర్ల దూరంలో ఉండే ఐరన్‌గల్ గ్రామానికి నడుచుకుంటు వెళ్లి విద్యార్థులకు విద్యనందించేవారని గ్రామస్తులు ఆమె చేసిన సేవలను కొనియాడారు.. ముఖ్యంగా తాను కేవలం చదువుపైనే దృష్టిని సారించి పలువురికి మార్గదర్శ కులయ్యారు..కోసిగిలోనే నివాసం ఉంటూ నిరక్షరాస్యులకు అక్షరాలను దిద్దిస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలిచారని పూర్వపు విద్యార్థులు తెలిపారు..అలాగే జంపాపురం గ్రామంలో అప్‌గ్రేడ్‌గా మారిన జెడ్పి హైస్కూల్‌కు హెచ్ఎంగా బాధ్యతలను తీసుకుని పాఠశాలబలోపేతానికి ఎనలేని కృషి చేయడంతో పాటు గ్రామంలో విద్యాభ్యాసం వైపు మళ్లేలా చేసిందని ఆమె గ్రామానికి చేసిన సేవలనుకొనియాడుతూ ఆశ్రువులు విడిచారు..ఈమె అంత్యక్రియలు ఆదివారం బహిర్భూమిలో నిర్వహిస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు..

# అడుగడుగునా గుంతలతో ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారి

### – ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రజలు

### – వారాల కొద్ది గడుస్తున్నా గుంతలు పూడ్చని దృశ్యం



**బండిఆత్మకూరు, అగస్టు 10, ప్రభాతవార్తః** నంద్యాల-ఆత్మకూరు ప్రధాన రహదారిలో ప్రయాణం చేయాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇటీవల ఈరహదారి వెంట నిత్యం వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పుడు ఒక ప్రముఖ ప్రైవేట్ టెలికం సంస్థ తన వ్యాపారాల అభివృద్ధిలో భాగంగా కేబుల్ వైర్ ఏర్పాటులో రహదారి వెంట పెద్ద పెద్ద గోతులు తవ్వి అలాగే వదిలేస్తున్నారు. త్రవ్విన మట్టిని ట్రాక్టర్లతో పక్కన వేయకుండా రోడ్లపైనే వేయడంతో వాహనదారులు ప్రమాదాలభారీన పడుతున్నారు. తవ్విన మట్టిని రోడ్డుమీద వేయడంతో వర్షాకాలం మొదలవడంతో ఆ రోడ్డు కాస్త మట్టిరోడ్డుగా మారి రాత్రిపూట ప్రయాణించే వాహనదారులకు తీసిన పెద్ద గుంతలు తెలియకపోవడంతో నేరుగా గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతూ తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారు. ఇటీవల ఓగ్రామంలో తీసిన గుంతలో పడి ఒకపాడి ఆవు మరణించడం జరిగింది. సంబంధిత అధికారులు మా త్రం చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో కేబుల్ వైర్ జేసిబిలతో పెద్ద పెద్ద గుంతలు తీసి అలాగే వదిలేస్తున్నారు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారి గ్రామాలైన పెద్దదేవులాపురం, సంతజూటూరు, బండిఆత్మకూరు, పార్నపల్లె, ఏ కోడూరు గ్రామాల ప్రజలతో పాటు అటువైపు వెళ్తున్న వందలాది వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారి వెంట ఇష్టానుసారంగా గుంతలు తీసి మట్టిని రోడ్డుపై వేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు. తీసిన గుంతలు వెంటనే పూడ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సంతజూటూరు గ్రామ సమీపాన ఆంజనేయస్వామి దేవాలయం మూలటర్నింగ్ వద్ద గత పదిరోజులుగా తవ్విన గుంతలను అలాగే వదిలివేయడంతో రాత్రి ప్రయాణించే వాహనదారులకు చాల ప్రమాదకరంగా తయారైంది.

# జిల్లాస్థాయిరగ్బీ పోటీలలో ప్రథమస్థానంలో నిలిచిన లక్ష్మాపురం గురుకుల బాలికల జట్టు



**పగిడ్యాల, ఆగస్టు 10, ప్రభాతార్త**

ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి రగ్బీఅంతర్ పాఠశాలల అండర్ 15 బాలికల పోటీల్లో పగిడ్యాల మండలం లక్ష్మాపురం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల జట్టు ప్రథమస్థానంలో నిలిచిందనీ ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ, వ్యాయామ ఉపాధ్యాయురాలు లావణ్య శనివారం తెలిపారు. ఆదర్శవిద్యాసంస్థల ప్రతినిధి డాక్టర్ యశస్విని రాష్ట్ర రగ్బీఆసియేషన్ ప్రధానకార్యదర్శి బి.రామాంజనేయులు ప్రథస్థానంలో నిలిచిన లక్ష్మాపురం జట్టుకు కప్పులను ప్రశంసాపత్రాలను అందజేశారనీ ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ, వ్యాయామ ఉపాధ్యాయురాలు లావణ్య తెలిపారు. ప్రథమస్థానంలో నిలిచిన జట్టును పాఠశాల అధ్యాపకబృందం అభినందించారు.

**రాష్ట్రస్థాయి రోప్ స్కిపింగ్ పోటీలకు ఎంపికైన లక్ష్మాపురం గురుకులం బాలికల జట్టు :**

పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలకలు కర్నూలు బిక్యాంపులో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభను నిరూపించుకోవడంతో రాష్ట్రస్థాయి రోప్ పోటీలకు స్కిపింగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ వ్యాయామ ఉపాధ్యాయురాలు లావణ్య శనివారం తెలిపారు. అండర్ -10 విభాగంలో హరిప్రియ, దివ్యవాణి, అండర్ -12 విభాగంలో అనరాథ, స్పందన, జ్యోష్ణవి, అండర్ -14 విభాగంలో అక్షయ, లక్ష్మి, భవాణి, వరలక్ష్మి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ, వ్యాయామ ఉపాధ్యాయురాలు లావణ్య తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలను పాఠశాల బృందం అభినందించారు.

# కుమార స్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు10, ప్రభాతవార్త**

శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కొసం షష్టిని పురస్కరించుకోని దేవస్థానం శనివారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడింది. కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కలా ్యణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, జనులకు ఆయారారోగ్యాలు, అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం, సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు. అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ, వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# నేడు వెల్దుర్తి మండలానికి పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు రాక

**వెల్దుర్తి, ఆగస్టు10, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలానికి ఈనెల11న పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు వస్తున్నారని మండల తెదేపా అధ్యక్షులు టిఇ.బలరాంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బలరాంగౌడ్ ఆదివారం మాట్లాడుతూ గుంటుపల్లి గ్రామ సమీపంలో పవన్‌చౌదరి, వాసంతి దంపతులు శ్రీ సీతారామంజనేయ ఆశ్రమం (ఓల్డేజ్ హోం)ను నిర్మించనున్నారని ఇందుకు సంబంధించి వారి ఆహ్వానం మేరకు భూమి పూజ చేసేందుకు ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు హాజరవుతున్నారన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి జిల్లా, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కొత్తపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్తః**

ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటూ సైబర్ నేరాల పట ్ల అ ప్రమత్తంగా ఉండాలని కొత్తపల్లి ఎస్ఐ హరిప్రసాద్ సూచించారు. ఆయన శనివారం మండలంలోని శివపురం గ్రామంలో ప్రజలకు కొత్త చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ అన్‌లైన్ ద్వారా లావాదేవిలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలు నమ్మరాదని తెలియని మెసేజ్‌పై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయమాటలు చెబుతూ బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని లోన్లు ఇస్తామని ఇతరత్రా ఆశచూపి అన్‌లై ద్వారా డబ్బులకు ఎరవేస్తారని అటువంటి వ్యక్తులు పంపే మేసెజ్‌లకు స్పందించరాదన్నారు. ప్రజలు అల్లర్లకు, ఘర్షణలకు, గోడవలకు పోకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. ఏవరైనా అల్లర్లకు ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా యువత ఎక్కువగా సెల్‌ఫోన్ వాడకం వల్ల తప్పుడు త్రోవలో నడుస్తున్నారన్నారు. మండలంలో వాహనదారులు నియమ నిబంధనలు పాటించి సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలన్నారు. ప్రజలందరు కలిసి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాటి దా ్వరా నేరాలను అరికట్టవచ్చున్నారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డు భూముల ప్రతిపాదన బిల్లును ఉపసంహరించుకోవాలి..

– కాంగ్రెస్‌పార్టీ ముస్లీం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిలానీ..

**కోసిగి, ఆగస్టు 10, ప్రభాతవార్త**



పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు భూముల ప్రతిపాదన బిలు ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ముస్లీం మైనారిటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.జిలానీ డిమాండ్ చేసారు.. శనివారం ఆయన వక్ఫ్‌బోర్డుపై విలేకర్లతో మాట్లాడారు.. దేశప్రధాని మంత్రి నరేంద్రమోడీ తన సొంత దేశంలోని ముస్లీంల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాడని, ఇందులో భాగంగానే వక్ఫ్ బోర్డుభూముల సవరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి అధికార బలంతో దానిని ఆమోదించుకుని ముస్లీంలకు తీరని ద్రోహంచేసాడన్నారు.. దేశ సంపదను దోచుకోవాలనే దురుద్ధేశ్యంతో నరేంద్రమోడీ టీమ్ అధికార బలాన్ని కూడుకట్టుకుని దేశంలోని ముస్లీంల హక్కులను అణచివేసి వారి బానిసలుగా చేయాలని చూస్తున్నాడని ఆరోపించారు.. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మహానాయకుల సేవలను గుర్తించని నరేంద్రమోడీ దురాశతో పరిపాలన చేస్తున్నాడన్నారు.. ఇప్పటికైన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు భూముల ప్రతిపాదన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిచో రాష్ట్రపతి దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.. లేనిపక్షంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రపతి భవనం ముందు సత్యాగ్రహ దీక్షను చేపడుతామనా ్నరు..

# 12 నుంచి సర్పంచ్‌లకు శిక్షణ..

**కోసిగి, ఆగస్టు 10, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలతో, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతంగ్రామ సర్పంచ్‌లకు ఈ నెల 12వ తేది నుండి మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు ఉంటాయని మండల అభివృద్ధిఅధికారి తెలిపారు.. సోమవారం నుండి బుధవారం వరకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలుపుతున్నారు.. ఇందుకు సంబందించి మండల పరిషత్ సమావేశ భవనంలోఅందరు సర్పంచ్‌లు తప్పకుండా హాజరు కావాలని ఈ శిక్షణ తరగతుల్లో గ్రామాల అభివృద్ధి నిధుల వినియోగంపైప్రత్యేకమైన అవగాహన ఉంటుందన్నారు.. కావున ప్రతి సర్పంచ్ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..

# 17న ఎపిమోడల్ స్కూల్ యాజమాన్యకమిటీ ఎన్నికలు

**పగిడ్యాల, ఆగస్టు 10, ప్రభాతవార్త**



పగిడ్యాలలోని ఏపి మోడల్‌స్కూల్ లో కోరం లేనందున వాయిదా పడిన యాజమాన్య కమిటీ ఎన్నికలు 17వతేదీన నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. శనివారం ప్రిన్సిపాల్ సుజన మాట్లాడుతూ నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాఠశాల ప్రాంగణంలో ఓటర్ జాబితా డిస్‌ప్లే చేశామన్నారు. తల్లిదండ్రులు గమనించి 17వతేదీన జరగనున్న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో పాల్గొని సభ్యులను, ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్‌ను ఎన్నుకోవాలనీ ప్రిన్సిపాల్ సుజన కోరారు.

# మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు అధిక సంఖ్యలో తరలిరావాలి



**హొళగుంద, ఆగస్టు 10, ప్రభాతవార్త**

మందకృష్ణ మాదిగ ఢిల్లీ నుంచి సుప్రీం కోర్టు తీర్పును శుక్రవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్‌ను విజయవంతం చేసుకుని హైదరాబాద్ గడ్డపై అడుగు పెడుతున్న సందర్భంగా స్వాగతం పలికేందుకు ప్రతి మండలం, ప్రతి పల్లెలో ఉండే మాదిగలు హైదరాబాద్‌కు తరలిరావాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు హెబ్బటం మాదిగ శనివారం పిలుపునిచ్చారు. ఈ నెల 13న హైదరాబాద్‌కు వస్తుండడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మాదిగలు పెద్దఎత్తున రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాము మాదిగ, పెద్ద ఉలిగప్ప మాదిగ, అంజి మాదిగ, శేషగిరి మాదిగ, రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవాలయం



**దేవనకొండ, ఆగస్టు 10, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ నందు కొలువైన శ్రీ లక్ష్మి కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసం మొదటి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఛైర్మన్ ఆర్ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత కౌలుట్ల స్వామి ఆలయం చుట్టూ పల్లకి సేవ నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. కానీ ఎన్నో సంవత్సరాలుగా శ్రావణమాసం మొదటి వారంలో ఇంత పెద్దఎత్తున భక్తులు తరలిరావడం ఇదే మొదటిసారి అని పలువురు భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆర్ వెంకటేశ్వరరెడ్డి, దేవాలయ సిబ్బంది శీను, సురేష్, రాజు, పండితులు వేణుగోపాల్, హరిప్రసాద్, ప్రజలు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

– కొలిమిగుండ్ల ఎమ్మార్పీఎస్

**కొలిమిగుండ్ల, ఆగస్టు10, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని దండోరా కమిటీహాల్‌లో శనివారం జరిగిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈనెల 13వ తేదిన హైదరాబాద్‌లో జరగబోయే మాదిగల విజయోత్సవ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొండ రామయ్య, గుర్రం పుల్లయ్యలు కోరారు. ఈ సమావేశానికి సంబంధించిన దండోరా కమిటీహాల్‌లో చర్చించారు. మాదిగల ఆత్మగౌరవం వర్గీకరణతో సాధ్యమైందని అందులో భాగంగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో విజయోత్సవ ర్యాలీ మరియు బహిరంగ సభ ఉంటుందని ముఖ్య అతిథిగా సభను ఉద్దేశించి మాట్లాడిన నాగేశ్వరరావు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు తెలియజేశారు.



# టిడిపి కార్యకర్త మృతి పార్టీకి తీరనిలోటు

– టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి



**కల్లుదేవకుంట(మంత్రాలయం), ఆగస్టు 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త పొంతల వెంకటేష్ మృతిచెందడం పార్టీకి తీరనిలోటని టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరులు, టిడిపి నాయకులు ఎన్.రఘునాథ్‌రెడ్డి అన్నారు. శనివారం కార్యకర్త మృతిచెందినట్లు సమాచారం తెలుసుకొని కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించారు. కార్యకర్త మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తంకార్యకర్త కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయం చేశారు. కార్యకర్త కుటుంబానికి పార్టీ తరుపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని రఘునాథ్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బావిగడ్డ రాఘన్న, రంగన్న, నాగన్న, రవి, నీసన్న, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 12న సర్పంచులకు శిక్షణా తరగతులు

**నందికొట్కూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఈ నెల 12 నుండి 14 వరకు మూడు రోజుల పాటు మండలంలోని గ్రామ సర్పంచులకు మరియు పంచాయితీ కార్యదర్శులు గ్రేడ్. 1, నుండి గ్రేడ్ 5 వరకు శుభ్రత మరియు ఘన వ్యర్థాల నిర్వహణ, జీపీడీపి పరిశీలన, ఎల్ఈడీ వీధి దీపాలు మొదలైన అంశాలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతుందని ఈఓఆర్డీ సంజన్న తెలిపారు. కావున మండలంలోని సర్పంచులు నందికొట్కూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే శిక్షణా తరగతులకు ఆధాఆర్‌కార్డు మరియు ఆధార్‌కార్డుతో లింక్ చేయబడిన మొబైల్ ఫోన్ తో హాజరు కావాలని ఆయన తెలిపారు.

# శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో బళ్ళారి ఎస్‌పి



**మంత్రాలయం, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటకలోని బళ్ళారి ఎస్‌పి శోభారాణి శనివారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట పిఆర్ఓ వ్యాసరాజాచారి, బిందుస్వామి తదితరులు ఉన్నారు.

# కెసి కాల్వకు 2300 క్యూసెక్కుల నీటి విడుదల

**పాములపాడు, ఆగస్టు 10, ప్రభాతవార్తః**

సుంకేసుల జలాశయం నుంచి కర్నూలు-కడప కాల్వకు 2300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున ్నట్లు కెసి కెనాల్ ఏఈ శ్రీనివాసనాయక్ శనివారం తెలిపారు. అయితే మండలంలోని లాకెన్స్‌ల వద్దకు 1684 క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది. అక్కడి నుండి తుడిచెర్ల ఉప కాల్వకు 300 కూ ్యసెక్కులు, నిప్పులవాగుకు 1214 క్యూసెక్కులు, ఆలగనూరు ఇన్నెట్ చానల్ కాల్వకు 170 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన వివరించారు. కెసి కాల్వకు నీటి విడుదల చేపట్టడంతో కెసి ఆయకట్టుకింద వరినాట్లు ప్రారంభమయ్యాయి.

# అంబేద్కర్ విగ్రహాలను తాకే హక్కు వైసీపీ నాయకులకు లేదు

**మాజీ సీఎం జగన్ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశాడు : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**నందికొట్కూరుటౌన్, అగస్టు 10, ప్రభాతవార్త :** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనబెట్టి మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశాడని, అలాంటి వైసీపీ నాయకులకు అంబేద్కర్ విగ్రహాలను తాకే హక్కే లేదని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. పట్టణంలో గెస్ట్‌హౌస్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జయసూర్య మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల హయాంలో అన్ని వర్గాల వారు అవమానాలకు గురయ్యారన్నారు. దళితులకు మేనమామ అంటూ తనకు తాను ప్రకటించుకున్న జగన్మోహన్‌రెడ్డి అందరికంటే ఎక్కువగా దళితులకే తీరని అన్యాయం చేశారన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే దాడులు పెరిగాయంటూ జగన్మోమహన్‌రెడ్డి కళ్లబొల్లిమాటలు చెబుతున్నాడన్నారు. వైకాపా హయాంలోనే ఒక దళిత వైద్యుడిని పిచ్చి వాడిగా చిత్రీకరించి అతని మరణానికి కారకులెవరో వైసీపీ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. అదేవిధంగా వైసీపీ ఎంఎల్‌సీ ఒక దళితుడిని చంపి అతని శవాన్ని ఇంటికి పార్సిల్ చేసిన ఘనత ఎవరిదో వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. వైకాపా హయాంలో చేసిన దురాగతాలను జగన్మోహన్‌రెడ్డి ఒకసారి గుర్తు తెచ్చుకుంటే మంచిదన్నారు. మహామహులు ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రులుగా పనిచేసి తమదైన శైలిలో గుర్తింపు తెచ్చుకున్నారని, వారిలో ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాలకు ఉన్న పేర్లు తొలగించి వాటి స్థానంలో తమ పేర్లు పెట్టుకోలేదన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా జగన్మోహన్‌రెడ్డి అంబేద్కర్ పేరున ఉన్న పథకాల పేర్లు కూడా తొలగించి అ స్థానంలో తన పేరుతో పథకాలను అమలు చేశాడన్నారు. పేద విద్యార్థుల కోసం అమలు చేసే బెస్ట్ అవాలబుల్ స్కూల్స్‌తో పాటు 27 సంక్షేమ పథకాలను జగన్మోహన్‌రెడ్డి రద్దు చేశాడన్నారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో కూడా వైసీపీ నాయకులు జేబులు నింపుకున్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయన్నారు. చివరకు రైతుల పొలాలకు సంబంధించిన రికార్డులపై కూడా తన ఫొటోనే ముద్రించుకున్నాడని, గతంలో ఏ పాలకులు కూడా ఇలాంటి పనులు చేయలేదన్నారు. చివరకు పొలాల సర్వే నెంబర్ రాళ్ల మీద కూడా తన ఫొటోను చిత్రీకరించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనతో విసుగుచెందిన రాష్ట్ర ప్రజలు అ పార్టీకి చరమగీతం పాడారని, అయితే అది మరచిన మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి మళ్లీ పర్యటనలు చేస్తూ టీడీపీపై బురదజల్లే మాటలు మాట్లాడుతున్నారని, అతని మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని, ఇక జగన్మోహన్‌రెడ్డి తీర్థయాత్రలకు వెళ్లడం మంచిదని జయసూర్య హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాకీర్‌బాష , టీడీపీ నాయకులు లాయర్ జాకీర్, పలుచాని మహేశ్వరరెడ్డి, ముర్తుజావలి, జమీల్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# సుండిపెంట అటవీశాఖ తాత్కలిక ఉధ్యోగులపై దాడి

**: దాడి చేసిన లింగాలగట్టు వాసులపై పిర్యాదు**





**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు10,ప్రభాతవార్త** సుండిపెంట అటవీశాఖ తాత్కలిక ఉధ్యోగులు లింగాలగట్టు టోల్‌గేట్ వద్ద విధులను నిర్వర్తిస్తున్న వారిపై శుక్రవారం రాత్రి 11.25 గంటల సమయంలో లింగాలగట్టు బోయక్యాంపుకు చెందిన పలువురు దాడికి తెగబడ్డారు.లింగాలగట్టు గ్రామంకు చెందిన యువకులు టోల్‌గేట్ వద్ద యువకులు తప్పతాగి ప్రయాణికులతో ఘర్షనకు దిగుతుండడంతో వారిని అడ్డుకున్నందుకు తిరిగి అటవీశాఖ తాత్కలిక ఉధ్యోగులపై తిరగబడి వీరంగం చేసారు.ఈ దాడికి సంబందించిన చిత్రాలు సిసి కెమెరాలు రికార్డు కాబడ్డాయి.ఘర్షనకు తలపడ్డారన్న విషయంపై అక్కడి సిబ్బంది ఉన్నాతాదికారులకు సమాచారం తెలపడంతో స్థానిక పోలిసులు సంఘటన స్థలంకు వద్దకు వెళ్లడంతో విషయం సద్దుమణిగింది.తదుపరి అటవిశాఖ ఉన్నాతాదికారుల జోక్యంతో సుండిపెంట రెండవ పట్టణ పోలిస్టేషన్‌లో తాత్కలిక ఉధ్యోగులు శనివారంనాడు పిర్యాదు చేసారు.తాత్కాలిక ఉధ్యోగులపై దాడి చేసిన విషయం కాలనీలో చర్చానీయాంశంగా మారింది.పోలిసుల విచారణలో వివారాలు వెల్లడికావాల్సి ఉంది.

**రైంజ్ ఆధికారి వివరణ:** తాత్కలిక ఉధ్యోగలపై జరిగిన దాడి విషయంపై అటవిశాఖ రైంజ్ ఆదికారి అయిన నరసింహులును ప్రభాతవార్త చరవాణీ ద్వారా వివరణ కోరగా జరిగిన సంఘటనపై సిసి కేమేరాల్లో రికార్డులను పరిశీలించడం జరిగిందని చెప్పారు.దాడికి పాల్పప్పడ్డా వారిపై పోలిస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయడం జరిగిందని వివరించారు.దాడికి పాల్పపడ్డవారిపై 7 మందిపై పిర్యాదు చేయగా వారిలో ముగ్గురిని గుర్తించడం జరిగిందని అన్నారు.ఈ విషయంపై ఉన్నాతాధికారులకు కూడా తెలియపరచడం జరిగిందని తెలిపారు.

## నందికొట్కూరు రూరల్ సి.ఐ టి.సుబ్రమణం



**నందికొట్కూరు,ఆగష్టు10, ప్రభాతవార్త:** నందికొట్కూరు రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా టి.సుబ్రమణ్యం ను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం సి.ఐ.గా ఉన్నారు. అక్కడి నుండి ఇక్కడి బదిలి అయ్యారు. ఇక్కడ పని చేస్తున్న బి.ఆర్.కృష్ణయ్య నంద్యాల వి.ఆర్.ఎస్.కు వెళ్ళారు. సోమవారం నూతన సి.ఐ.గా పదవి భాధ్యతలు చేపడుతారని తెలిసింది.

## మాజీ ఎంఎల్‌ఏ నియోజకవర్గంకు ఏమిచేశాడో అందరికి తెలసిందే..

**: ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని విమర్శించే అర్హత మాజీ ముఖ్యమంత్రికి లేదు**
**: బుడ్డా కుటుంబం అంటేనే అందరికి అభిమానం**
**: అన్నం పెట్టే కుటుంబానికి రాజకీయ స్వార్థాల కోసం తప్పుడు ఆరోపణలు**
**: శ్రీశైలం నియోజకవర్గంలో అభివృద్ధి చేసిందే బుడ్డా కుటుంబం**
**: అభిమానం ఆప్యాయత ఆదరించే కుటుంబంతోనే రాజకీయం చేస్తాం**
**: ఎంఎల్‌ఏ బుడ్డా ప్రజాభిమానంతో ముందుకు వెళ్తుండడంతో సహించలేని వైసిపి నేతలు**
**: క్లస్టర్ ఇంచార్జీ టిడిపి సీనియర్ నాయకులు మల్లికార్జునరెడ్డి**

**ఆత్మకూరు,ఆగష్టు10,ప్రభాతవార్త:** రాజకీయ స్వార్థాల కోసం వైసిపి పార్టీ నేతలు ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని విమర్శించే అర్హత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి లేదని ఆత్మకూరు క్లస్టర్ ఇంచార్జీ, టిడిపి సీనియర్ నాయకులు మల్లికార్జునరెడ్డి, వైసిపి నేతలపై మండి పడ్డారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రజాభిమానంతో ముందుకు వెళ్తూంటే బుడ్డా కుటుంబంపై బురద చల్లె విదంగా రాజకీయాలు కొనసాగించడం సరైంది కాదని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలోని మహానంది మండలంలోని సీతారామాపురంలో జరిగిన సంఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనవసరమైన వాఖ్యాలు చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. శ్రీశైలం నియోజకవర్గంలో చరిత్రగా చెబుకునే రాజకీయం బుడ్డా కుటుంబంతోనే సాద్యమవుతుందని వివరించారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం పేదోడి కష్టాలు తెలుసుకోని వెన్నంటిగా నడిచే నాయకత్వ రాజకీయం బుడ్డాది అని తెలిపారు. నియోజకవర్గంలో స్వార్థపు రాజకీయాల కోసం ప్రజాభిమానంతో ముందుకు వెళ్తాన్న ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని వైసిపి నేతలపై మండి పడ్డారు. గత టిడిపిప్రభుత్వంలో శ్రీశైలం నియోజకవర్గంలో రైతన్నల అభివృద్ధి కోసం బుడ్డా వెంగళరెడ్డి లిప్ట ఇరిగేషన్ పనులు పూర్తి చేసి జాతికే అంకితం చేసిన ఘనత బుడ్డా రాజశేఖరరెడ్డికే దక్కిందని కోనియడారు. ఎన్నడు లేని విదంగా నియోజకవర్గంలో రాజకీయ చరిత్రను తిరగవ్రాసి శ్రీశైలం గడ్డపై తెలుగుదేశం జెండా ఎగరవేయడంతో ప్రజా శ్రేయోస్సు కోసం పాటుపడుతున్న ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సరైన గుణపాఠం చెప్పక తప్పదని ఘాట్‌గా హెచ్చరించారు. నియోజకవర్గంలో బుడ్డా కుటుంబం అంటే ఏమిటో అందరికి తెలుసు అని గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధి కొనసాగుతే వైసిపికి రాబోయో రోజులో భవిష్యత్ ఉండదనే భయంతో ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసుకుంటూ వైసిపి నేతలు వారి పబ్బం గడుపుకుంటున్నారని తెలియజేశారు.

## ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబును కలిసిన ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు



**పత్తికొండ,ఆగస్టు 10,ప్రభాతవార్త** పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కెఈ శ్యాంబాబును ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ యూనియన్ డిస్టిక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి గౌస్,డివిజన్ ప్రెసిడెంట్ ఉసేని,వైస్ ప్రెసిడెంట్ సాలే బొకారి,కోశాధికారి జెఎండి ఆలీలు శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు ఏది కావాలన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫకృద్దీన్,జాకీర్ హుస్సేన్,గౌరవ సభ్యులు ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుండి కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**బేతంచెర్ల, ఆగస్టు10, ప్రభాతవార్త:** బేతంచెర్ల నుండి నంద్యాల వెళ్ల రైల్వే లైన్‌లో గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి కిందపడి మృతి చెందినట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఖలీల్ తెలిపారు. కిష్టమ్మకోన రైల్వేస్టేషన్ సమీపంలో వెళ్లే రైలు నుండి కిందపడి చనిపోయిన వ్యక్తి వయస్సు దాదాపు 55 ఏళ్లు ఉండవచ్చునని ఆయన తెలిపారు. మృతుడి వద్ద తుగ్గలి రైల్వేస్టేషన్ నుండి డోన్ రైల్వే స్టేషన్ వరకు టికెట్ ఉన్నట్లు ఆయన తెలిపారు. సంబంధిత వ్యక్తి లేత నీలం రంగు చొక్కాను ధరించి టవల్ కలిగి ఉన్నాడని ఆయన తెలిపారు. గుర్తించిన వారు నంద్యాల రైల్వే పోలీసులను సంప్రదించాలని ఆయన కోరారు.

## కొళాయి కనెక్షన్లపై ఇంటింటి సర్వే



**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 10, ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి రక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ అదేశాల మేరకు ఇంటింటికి కుళాయిల సర్వే చేపడుతున్నట్లు నగర పాలక కమిషనరు పివి రామలింగేశ్వర్ అన్నారు. శనివారం నగర పాలక శాఖ సంచాలకులు హరినారాయణ మున్సిపల్ కమిషనర్లుతో విడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. స్థానిక ఎస్బీఐ కాలనీలోని కౌన్సిల్ హాల్ నుండి విడియో కాన్ఫరెన్స్ సమీక్షలో కమిషనరు రెవిన్యూ, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, అడ్మిన్, ఎమెనెటిస్ సెక్రెటరీలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కమిషనరు మాట్లాడుతూ ప్రతి ఇంటికి తాగునీరు కనెక్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అందులో భాగంగా తొలిత ఇంటింటి సర్వే చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 12వ తేది యాప్ ప్రారంభం అవుతుందని అదేరోజు నుండి అడ్మిన్, ఎమెనిటిస్ సెక్రటరీ క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యటించి సర్వే చేసి యాప్‌లో నమోదు చేస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో డిఈఈ రవిప్రకాష్ నాయుడు, ఆర్ఓ జునైద్, ఇశ్రాయెల్ ఏఈ జనార్ధన్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**మిడుతూరు, ఆగస్టు10, ప్రభాతవార్త;** స్థానిక మోడల్ పాఠశాలలో విద్యార్థి, విద్యార్థులకు నీటి సమస్య పరిష్కారానికి బోర్ వాహనాన్ని పంపి నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ఇటీవల మిడుతూరులోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం అనంతరం ఎమ్మెల్యే మోడల్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ మోడల్ పాఠశాలలో నీటి సమస్య తలెత్తిందని విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. నీటి సమస్య పరిష్కారానికై వెంటనే బోరు వాహనాన్ని పంపి సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మాట ఇచ్చారు. అందులో భాగంగా శనివారం మోడల్ పాఠశాల ఆవరణలో మంచినీటికై బోరు వేసి మాట నిలబెట్టుకున్నారు. మండల టీడీపీ నాయకులు కాతా రమేష్‌రెడ్డి, కాతా రామచంద్రారెడ్డి, కాతా రాజారెడ్డి పర్యవేక్షనలో బోరు పనులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సలీం, కాతా కార్తీకేయరెడ్డి, ఇంతియాజ్, విద్యాకమిటీ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, లక్ష్మినారాయణ, చాంద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన వైకుంఠం శివప్రసాద్,జ్యోతి దంపతులు

**ఆలూరు,ఆగస్టు 10,ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,జ్యోతి దంపతులు హైదరాబాద్‌లో నారా లోకేష్ స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధిపై పలు అంశాలు నారా లోకేష్‌తో చర్చించినట్లు వైకుంఠం శివప్రసాద్,జ్యోతి దంపతులు తెలిపారు.



## మూగజీవాలకు ప్రభలుతున్న అంటువ్యాధులు

**– మృతి చెందుతున్న మూగజీవాలు**



**గోనెగండ్ల ఆగస్టు 10 ప్రభాతవార్త** గోనెగండ్ల మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామంలో గత రెండు రోజులుగా మూగజీవాలకు అంటురోగాలు ప్రభలుతున్నాయి.దీంతో శనివారం కొప్పు శివ కు చెందిన ఒక పోట్టేళ్లు,మూడు గొర్రెలుకు అంటువ్యాధులు సోకి మృతి చెందాయి.దాదాపు రూ.80వేల నష్టం జరిగిందని యజమాని శివ ఆవేదన వ్యక్తం చేశారు.మందులు వేసినప్పటికి వ్యాధి అదుపులోకి రావడం లేదని మూగజీవాల యజమానులు తెలుపుతున్నారు.మండలంలోని పలు గ్రామాలలో మూగజీవాలకు అంటు వ్యాధులు సోకుతున్నాయని పుశువైద్యాధికారి తగు చర్యలు తీసుకోవాలని మూగజీవాల యజమానులకు కోరారు.అలాగే గొర్రెల యజమానులు గొర్రెలకు వ్యాధులు వచ్చినప్పుడు పశువైద్యాధికారులను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా గంజహాళ్ళి బడేసాహెబ్ పెద్ద ఉరుసు మహోత్సవం



**గోనెగండ్ల ఆగస్టు 10 ప్రభాతవార్త** గంజహాళ్ళి బడేసాహెబ్ పెద్ద ఉరుసు మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది.భక్తులు పెద్ద ఎత్తున ఉరుసు మహోత్సవం కు హాజరయ్యారు. తెల్లవారుజామున స్వామి వారి వారసులు గంధంను తీసుకొని స్వామి వారి జీవసమాధి వద్దకు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.గంధం ఉత్సవంకు పెద్ద సంఖ్యలో భక్తులు హజరై స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా పీఠాధితులు మాట్లాడుతూ శ్రావణ మాసంలో పంచమి తిథి యందు గంజహాళ్లి గ్రామంలో బడేసాహెబ్ స్వామి వారి పెద్ద ఉరుసు మహోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఉరుసు మహోత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు.

# డిఎస్పీ రామాంజినాయక్‌కు ప్రత్యేకాభినందనలు

**– జనసేన పార్టీ నేతలు**

**ఆత్మకూరు,ఆగష్టు10, ప్రభాతవార్త:** పోలీసుశాఖలో సాదారణ బదిలీలలో విది నిర్వహణలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డిఎస్పీ రామాంజి నాయక్‌ను శనివారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో జనసేన పార్టీ నేతలు ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రచారకార్యకర్త శ్రీరాములు, పట్టణ యువ నాయకులు అరుణ్ కుమార్‌లు దుశ్శాలవలతో, పూలపుష్పాలతో ప్రత్యేకాభినందనలు తెలియజేశారు. జనసేన పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో నూతనంగా బాధ్యతలు చేపట్టడంతో జనసేన పార్టీ తరపున హర్షం వ్యక్తం చేశారు. శాంతి భద్రతాలపై యువతను అదుపులో పెట్టే విదంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ నేతలు డిఎస్పీ దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్లిన్నట్లు వివరించారు. ఏవైన సమస్యలుంటే పిర్యాదు దారుల ద్వారా సమస్యలను పరిష్కరించే విదంగా పోలీసుశాఖ ముందుంటుందని జనసేన పార్టీ నాయకులకు డిఎస్పీ రామాంజి నాయక్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగరాజు, శ్యామ్, సుధాకర్, హుసేన్, హబిబుల్లా, తదితరులు పాల్గొన్నారు.

